నూలు సరఫరా పరిపాలనా పరమైన సమస్యలు ఇవి ముఖ్యమైనవి, సహకార సంఘాలు లేకపోవడం వల్ల నేతన్నలు వ్యాపారీయులకు అమ్ముకుంటున్నారు, దీనివల్ల కష్టపడి ఎవరేసే చేనేత కార్మికులు యిబ్బందులకు గురవుతున్నారు. 1961 - 66 సంవత్సరాల్లో కేంద్రీకృత పద్ధతిలో నూలు సరఫరా జరిగేదని, కరీనకు విజ్ఞప్తి చేస్తూ నూలు ధరలు 1970 జనవరినాటి ధరలకు స్థిరీకరించాలని కోరారు.

చెక్కులపై చలామణీ అధికారంబి.డి.వోలకు పునరుద్ధరించాలి

గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 16

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించుటకు చెక్కులపై చలామణీ అధికారం బి. డి. ఓ. లకు పునరుద్ధరించాలని గుంటూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జీవన్ క్రింది ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సంవర్ధంలో చెక్కులపై సంతకంచేయు అధికారం బి. డి. ఓ. నుండి ప్రభుత్వం కొనగించింది.

ప్రస్తుతం ఉద్యోగులు - విద్యార్థులు సమ్మెను విరమించారు. ప్రశాంత వాతావరణం నెలకొన్నది. ఇక మాసాలలో పన్ను (చేసిన వారికి), చేయువారికి జీతాలు చెల్లించి వెంటనే అదుకొనవలసి వుండగా డిసెంబరు 72 కు మాత్రం యిచ్చారు. 1973 జనవరి జీతం ఇంతవరకు చెల్లించబడివుండలేదు. ఎప్రిలు మార్చినెలల జీతాలు ఉపాధ్యాయులకు చెల్లించవలసివుంది.

ప్రభుత్వం బి. డి. వోలకు చెక్కులపై అధికారంలేని కారణంగా ఈ జాప్యం జరిగింది. బి. డి. ఆఫీసులో బిలు సరిచూడబడిన తదుపరి, కొత్తబిల్ వారి సమోదం పొందవలసివుంది. అంటే మూడు ఆఫీసులో తిరిగివేయాలి. వారి ఆమోదం పొందవలసి వుంది జీతాలు ఎప్పుడు యిచ్చేది ఎవరూ చెప్పలేకున్నారు.

ప్రభుత్వ ఆఫీసులలో జరిగే జాప్యం అందరికీ తెలిసిందే కనుక ప్రభుత్వం ఆలస్యం పరిహరించి యీ కొంతలం విధానం వలన ఉపాధ్యాయులకు వత్తాంలో జీతాలు అందక యిబ్బందులకు గురవుతున్నారు.

చేనేత అవసరాలకు నూలు విడుదల చేయాలి

మంగళగిరి సహకారసంఘ అధ్యక్షుని ప్రకటన

మంగళగిరి, ఏప్రిల్ 16

చేనేత పరిశ్రమ అవసరాలకు వెంటనే నూలు విడుదలచేయాలని మంగళగిరి సహకార సంఘ అధ్యక్షులు శ్రీ బావార్లు ఉమా మహేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరుతూ క్రింది ప్రకటన చేశారు.

నూలు మిలుదు తమ ఉత్పత్తులను ప్రభుత్వం నమోదవే చేసినవారికి మాత్రమే నిజమైనదాలని, మార్చి 15 వ తేదీన ఇన్స్పెక్టర్ కమిషనర్ మిదాం వారికి యిచ్చిన ఉత్తర్వులకు నూలుమిల్లులు, వారి రీటైలర్లకు, డీలర్లకు కొలవరేటెడ్ సొసైటీలకు నూలు విడుదల అవుచేశారు. ఇది జరిగి నెలరోజులు గడిచినా ప్రభుత్వం నామకే చేసిన వారి ద్వారా జాబితాలకు నూలుపప్పు యివ్వకపోవడం విచారకరం ఇది ఎన్నిక్షణాలు మారి కొంత కాలం పాగినవో చేనేత కార్మికులలో ఆశలు మరిగాలు నిరాశనిస్పృహ తప్పదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని కండిలు రెట్టింపు చేసిన కార్మికులకు నూలు అందించేందుకు ఏర్పాటు చేయవలసిందిగా అయన కోరారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త మృతి

అంబాజీపేట, ఏప్రిల్ 16

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా అంబాజీపేటగ్రామస్తుడు శ్రీ మంకర సూర్యారావు గుండెపోటువల్ల ఇటీవల మృతి చెందారు

శ్రీ సూర్యారావు కొంతకాలంలో కమ్యూనిస్టుపార్టి కార్యక్రమాలలో చాలా చురుకుగా పని చేస్తున్న కార్యకర్త అయిన మృతికి కమ్యూనిస్టుపార్టి సానుభూతి తెలిపింది.

సత్యవేడు సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుని ఎన్నిక

కాళహస్తి, ఏప్రిల్ 15,16 16

చిత్తూరుజిల్లా సత్యవేడు తాలూకా భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు ఇ. వెంకటగోపాల రెడ్డి మృతి చెందగా యీనెల 11 న ఎన్నిక జరిగింది శ్రీ ఎ. సుబ్బనాయుడు అధ్యక్షులుగా జరిగిన పరిశీలనలో ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా వున్న శ్రీ ఎ. దశరథరెడ్డిని అధ్యక్షులుగాను యాం. వెంకటసుబ్బాయుడు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

వేణుగోపాలరెడ్డి హత్య సందర్భంగా అరెస్టులు

శ్రీ వేణుగోపాలరెడ్డి హత్య నందర్భంగా, వారు యిచ్చిన మరణ వాంగ్మూలంలోని కొందరు వ్యక్తులు, శ్రీయుతులు యస్ భాస్కరరెడ్డి, కె రామచంద్రారెడ్డి, యం శ్రీహరి (బ్రతుకు), వాకాటి ప్రభాకరరెడ్డి, వాకాటి దయాకరరెడ్డి తదితరులను పోలీసు స్టేషనులో హాజరై రిపోర్టు చేయాలనీ, వీరిని పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు పంపారని వెలువడ్డవని పోలీసు వర్గాలు అరగుతున్నవి.

సత్యవేడు సమితి సర్వసభ్య సమావేశం

సత్యవేడు పంచాయితీ సమితి అడిట్ సమావేశం, ఉపాధ్యక్షులు శ్రీ ఆర్.ఆర్. పాపయ్య అధ్యక్షతన ఇటీవల జరుగనున్నది. బి. డి. ఓ. శ్రీ పి. ఆర్. ఇంజనీర్ రావు 1972-73 సవరణ అడిట్ 1973-74 అంచనా బడ్జెటు ప్రవేశపెట్టారు. పై బడ్జెట్లను ఏకగ్రీవంగా ఆమోదించారు

వైద్యం, మరియు ప్రజారోగ్యమునకు రు. 44,200, పాడి అభివృద్ధి రు. 1,78,000, సాంఘిక సంక్షేమం రు. 24,410, చిన్నపిల్లవసతులకు రు.50,000 కేటాయించారు.

అమెరికా మంత్రి ఆసియా దేశాల పర్యటన

వాషింగ్టన్, ఏప్రిల్ 15

అమెరికా డిప్యూటీ విదేశాంగ మంత్రి కెనెత్ ఎన్ ఆసియా దేశాల్లో పర్యటించనున్నారని గాను నిన్న ఇక్కడివుంచి బయలు దేరారు. ఆయన ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, భారత్, ఇరాన్, నేపాల్, పాకిస్తాన్, శ్రీ లంకలలో పర్యటిస్తారు

కెనెత్ ఎన్ లోగడ జోనస్ విదేశాంగ సహాయక కార్యదర్శిగా పనిచేశారు.

అసిపాబాద్‌లో 500 మందితో పూరేగింపు

అధిక ధరలు, దుర్భిక్షం, మంచినీటి సమస్యలపైసబ్ కలెక్టరుకు వెంపెంరాండం

అసిఫాబాద్, ఏప్రిల్ 16

అధిక ధరలు, దుర్భిక్ష పరిస్థితులు, మంచినీటి సమస్యలను అత్యవసరం పరిష్కరించాల్సి సమస్యలుగా ప్రభుత్వం గుర్తించి తక్షణం చర్యలు గైకొనాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా రైతు సంఘం నాయకత్వాన్ని అసిఫాబాద్‌లో 500 మందితో పూరేగింపు జరిపి. సబ్‌కలెక్టర్‌కు మెమొరాండం యిచ్చారు

జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ ఏ. నర్సయ్య, శ్రీయుతులు ఎస్. మల్లయ్య, దుర్గయ్య, దారి దాబూరావు నాయకత్వం వహించారు. పూరేగింపు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుముందు ప్రారంభమై సబ్ కలెక్టర్ ఆఫీసుకు చేరుకున్నది.

కలెక్టరీ ఆఫీసుముందు సత్యాగ్రహం చేస్తుండగా జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఏ నర్సయ్య సబ్ కలెక్టరుకు మెమొరాండం యిచ్చారు

మెమొరాండంలోని సమస్యల గురించి ప్రభుత్వానికి రాసి, తగుచర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ అన్నారు. ఉత్పాతహత్యలూరుకు కలుపుకొని, మెమొరాండం సమర్పించారు. అయినకూడా తగిన చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

ఈ మెమొరాండం కాపీలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు, ప్రధాన కమ్యూనిస్టు సమితి కార్యాలయానికి పంపారు.

మెమొరాండం క్రింది యీ అంశాలు అన్నాయి:

ఆహార ధాన్యాలధరలు గత మూడు మాసాలుగా అంతులేకుండా పెరుగుతున్నాయి. కిలో పిండ్యం రు. 2 లు వారా అమ్ముతున్నారు. ఎల్లి నూనె కిలో రు. 6-10 అమ్ముతున్నారు. ప్రభుత్వంవల్లజరిగేస్తున్న పిండ్యం చక్కెర, గోధుమ, గ్యాసునూనె సకాలంలో దొరకటంలేదు. పెరుగుతున్న ధరలను అరికట్టుటకు ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాం. ప్రభుత్వంవెనక కాడ్డుమీద యిచ్చేవి తగ్గించబడుచున్నవి సరఫరాలో, గ్రామాలలో పౌరసరఫరాల ద్వారా కిలో పిండ్యం రూపాయికి, పంచదార 2 రూపాయలకు, కిలో బొగ్గులు 60 పైసలకు అమ్మండారి

మంచినీటికి రాలా యిబ్బందిగా వుంది. ప్రభుత్వం బావులు త్రవ్వించి, రిగ్గుల ద్వారా బావులలోకు చేయించి మంచినీరు అందించాలి

ఈ జిల్లాలో పశువుల వ్యాధి విజృంభణకు ప్రభుత్వం పూనుకోవాలి. కడుపు పనులు దేరాయి.

ఆశుగల అమెరికాస్తాన్, బంగ్లాదేశ్, భారత్, ఇరాన్, నేపాల్, పాకిస్తాన్, శ్రీ లంకలలో పర్యటిస్తారు

కెనెత్ ఎన్ లోగడ జోనస్ విదేశాంగ సహాయక కార్యదర్శిగా పనిచేశారు.

జిల్లా కలెక్టరు వద్దకు చేనేత కార్మికుల రాయబారం

— కాకినాడలో

కాకినాడ, ఏప్రిల్ 16

తూర్పుగోదావరిజిల్లా, పిఠాపురం తాలూకా కొత్తపల్లి, పత్తాపురం, కొండెపర్రు కొత్తపల్లి, రమణక్కపేట, మూలపేట, కొత్తపల్లి, కాకుమానిరి, గొల్లపాలెం, గ్రామాల చేనేత కార్మికులు సుమారు 200 మంది పైకి పైకి రోడ్డు ధరలు తగ్గించాలని చేనేత కార్మికులకు ప్రభుత్వం తీసివేసిన కలుగచేయాలనీ, నూలు మిల్లులకు తీయాలనీ చేయాలనీ, వివాదాలు చూస్తూ కాకినాడలో, జిల్లా కలెక్టరుకు 1973 సంవత్సరంలో వినతి పత్రం సమర్పించారు

ఈ ప్రదర్శనకు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ బోడాపాటి సత్తి, గ్రామ చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ పడిగే ముత్యం, తాలూకా యువజన సంఘ నాయకులు చందవాల అప్పారావు, శ్రీ అందాడు సిద్ధప్పరావు ప్రభృతి పెద్ద గోపాలరావు, మువ్వల సూర్యారావు, శ్రీ గాంధీ సుబ్బారావు వారు తదితరులు పాల్గొన్నారు.

నూలు రేట్లు 1970 జనవరికి తగ్గించాలని, నూలు రేషన్ కాదు మగ్గమున్న ప్రతి చేనేత కార్మికునికి యివ్వాలని, ప్రతి చేనేత కార్మికునికి ప్రభుత్వం నూలు సరఫరా చేయడంవలన వెంకు రు. 150 పొదుపు తీసివేయడం యివ్వాలని, చేనేత వారికి ప్రభుత్వం యిచ్చే అక్కచవి రుణాలు యిరవయిన చేనేత వారికి ముట్టలేదని, వెంటనే అక్కచవి రుణాలు చేనేత కార్మికులకు మంజూరు చేయాలనీ, చేనేత కార్మికులకు పని రోజులు గ్యారంటీ చేయాలని డిమాండ్ చేస్తూ పత్రికలు మాట్లాడారు.

కంపెనీ కొనుగోలు విధానాన్ని విమర్శిస్తూ, కార్మికుల డిమాండ్లను తెలియజేస్తూ కార్మికుల హక్కుల రక్షణకు ఐక్య కార్యాచరణకు పిలుపునిస్తూ కార్మికులను ప్రోత్సహించి చైతన్యపరచి పోరాడాలని పిలుపునిచ్చారు పత్రికా సమావేశం జరిపారు.

జిల్లా కలెక్టరు పై విషయాలు సానుభూతితో విని, వెంటనే చేనేత వారికి తగిన సంతృప్తి పరిహారం చేయడానికు కృషి చేయగలమని హామీ ఇచ్చారు. వారి ఆధ్వర్యంలో కార్మికులు సంతృప్తి పడేటట్లు చేయగలమని హామీ ఇచ్చారు.

ఐ.ఎల్.టి.డి కంపెనీ కార్మికుల సమ్మె

— కొవ్వూరులో

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. వర్కర్స్ ఫెడరేషన్ సంయుక్తంగా యిచ్చిన పిలుపు మేరకు రేపు, మార్చి 17 వ తేదీన ఎన్నడు గోదావరి జిల్లా కొవ్వూరులో ఐ. ఎల్. టి. డి. కంపెనీలో 1300 మంది శ్రీకాం. 900 మంది సిబ్బందులు సమ్మె చేశారు.

సమ్మెలో నూటికి నూరు శాతం కార్మికులు పాల్గొన్నారు,

కంపెనీ ప్రధాన గేటు ఎదుటగా సమ్మె చేస్తున్న కార్మికుల సమావేశం జరిగింది శ్రీ మారెళ్ళ నరసింహారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఏపీఎన్ఆర్, దాలాలిదాస్ సమ్మె చేస్తున్న వారినుద్దేశించి మాటాడారు, కంపెనీకి కొనుగోలు విధానాన్ని విమర్శిస్తూ, కార్మికులకు పని రోజులు గ్యారంటీ చేయాలని డిమాండ్ చేస్తూ పత్రికలు మాట్లాడారు.

కంపెనీ కొనుగోలు విధానాన్ని విమర్శిస్తూ, కార్మికుల డిమాండ్లను తెలియజేస్తూ కార్మికుల హక్కుల రక్షణకు ఐక్య కార్యాచరణకు పిలుపునిస్తూ కార్మికులను ప్రోత్సహించి చైతన్యపరచి పోరాడాలని పిలుపునిచ్చారు పత్రికా సమావేశం జరిపారు.

శ్రీయుతులు మారెళ్ళ నరసింహారావు, దాలాలిదాస్ నాయకత్వాన కార్మికులందరినీ కొవ్వూరుమున్సిపాలిటీలో పూరేగింపు జరిపారు,

మండపేట సభ సందర్భంగా 8 మంది అరెస్టు

మరికొన్ని వివరాలు

మండపేట, ఏప్రిల్ 16

ఆలమూరు తాలూకా మండపేటలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈనెల 6 వ జరిగిన సప్తమ్యేళా బహిరంగసభ సందర్భంగా రౌడీయ్య పటనంకు బాధ్యులైన 8 మందిని అరెస్టు చేశారు.

వేర్పాటువాదులు బాంబులు పుచ్చుకొని, విద్యుత్సౌధికి అంతరాయం కలిగించి సభను భగ్నం చేయాలని ఎన్నివిధాలనుకున్నకర కార్యక్రమాలు సాగించినా సభ జయప్రదమైన విషయం పాఠకులకు విదితమే.

అరెస్టు చేయబడిన వారిలో శ్రీయుతులు ఎలేటి సుబ్బారావు, నుల్లిడి వెంకటేశ్వర్లు, ఎ వెంకటేశ్వర్లు, పాలకర్ల లక్ష్మణదాసు, రెడ్డి లక్ష్మీరావు, అప్పారి రాజా, ముత్యాల సత్యనారాయణ, కొల్లాటి అప్పారావు వున్నారు.

కోడ్డులో విచారణ జరిపిన అనంతరం మొత్తం ఎనిమిది మందికి ఒక్కొక్కరికి రు 50 వంతున జరిమానాలు విధించి, 8 గురిని విడుదల చేయటంజరిగింది. ప్రముఖ ఆంధ్రదేశ వాయిస్కులుగా చెప్పబడుతున్న ప్రివిలేజ్ ముద్దునూరి శ్రీ ముత్యాలరావుగారు అను మాత్రం ఇన్‌కంటాక్స్ ఆఫీస్ తగుపెట్టడంలాంటి దౌన్నత్యపాటవంతో పంపబడం వున్న విచార కేసులోవున్న కారణంగా 10 రోజులు రిమాండ్‌లో వుండినట్లు తెలుస్తున్నది.

మరికొన్ని వివరాలు

బహిరంగ సభ రోజున ఆంధ్రదేశ ప్రోహిబిషన్ శ్రీ మండల ఆప్పారావు అనే వ్యక్తి పై కిరోసిన్ తీసుకుపై విసిరి కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఆ సందర్భంలో పాక్ కొట్టి ఆ యువకుడు క్రిందపడి కాలు, చెయ్యి, దెబ్బతగిలినట్లు, ప్రస్తుతం అతను కాకినాడ ఆస్పత్రిలో వున్నట్లు తెలుస్తున్నది.

ఈ సభకు ఎస్ ఐ.తో సహా 10 మంది పోలీసులు బందోబస్తునున్న పెందలకు 10 గజాల దూరంలో జరిగింది ఈ దెబ్బ, పోలీసుకు ముందే తెలిసినందువల్ల ప్రజలు అమమాని మిగ్గారు.

శ్రీ పొన్నలూరి రాధాకృష్ణమూర్తి సంతాపసభ

— తిరువూరులో

తిరువూరు, ఏప్రిల్ 18

తిరువూరు సహకార రూమునవల్పాలకు అధ్యక్షులు శ్రీ పొన్నలూరి రాధాకృష్ణమూర్తి వార్షికసభ జరిగింది. మాజీ శాసన సభ్యులు శ్రీ పేట బాపయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ రాధాకృష్ణమూర్తి సంతాప తీర్మానం బలం అన్నారు. దేశ్ను పదుగురికి పోయిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అనేక కష్టనష్టాలను సహించారని శ్రీ రామయ్య అన్నారు. అయిన తన జీవితాన్నంతా విద్యార్థి ప్రజా సేవకు అంకితం చేశారని సంతాప ద్వారా యువతకు తెలియజేశారు.

రాధాకృష్ణమూర్తికి అత్యంత సన్నిహితుడైన శ్రీ పోగుల శంకరరావు మాట్లాడుతూ ఆ ప్రాంత ప్రజలకు రాధాకృష్ణమూర్తి ఏ విధంగా ప్రేమ పాత్రుడైనదీ వివరించారు. అయిన తన రచనలద్వారా అక్కడి ప్రజలను చైతన్యవంతుల్ని చేశారన్నారు.

తిరువూరు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మంకర వీర భద్రరావు మాట్లాడుతూ రాధాకృష్ణమూర్తి తాను సమ్మిళితమయ్యారనోపం విధ్వంసంగా పట్టుదలతో పనిచేశారన్నారు. తనకున్న కొద్ద

గన్నవరంలో ఏప్రిల్ 14వ తేదీన వ్యవసాయ కార్మిక సదస్సు సందర్భంగా జరిగిన బహిరంగసభకు వెళుతున్న వ్యవసాయ కార్మికులు

ఆహారదాన్యాల సేకరణకు రు. 1050 కోట్లు

1973-74 అంచనాలను తెలుపుతూ ఆహార శాఖా స్టేట్ మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

1973-74 సంవత్సరంలో ఆహారధాన్యాల సేకరణకు ప్రస్తుత అంచనాలమేరకు రు. 1050 కోట్లు అవసరమౌతాయని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎస్. సింధే వ్రాతపూర్వక సమాధానమిచ్చారు.

ఆహార ధాన్యాల కొనుగోలుకు సబ్సిడీ పెట్టబానికి ఈ మొత్తం డబ్బు ఒకేసారి అవసరం పడదనీ, ఎందుచేతనంగా ప్రభుత్వ సంస్థలద్వారా జరిగే అమ్మకాలద్వారా కొంత డబ్బు లభ్యమవుతుందని ఈవిధంగా ఆహారధాన్యాల కొనుగోలుకు ప్రభుత్వం దాదాపు రు. 810 కోటు విడుదల చేయవలసి వుంటుందని అయిన అన్నారు

ప్రస్తుతం ఆహార కార్పొరేషన్‌కు స్టేట్ బ్యాంకు నుండి రు. 150 కోట్ల మేరకు ఓవర్ డ్రాఫుటు పొందే సౌకర్యమున్నదని ఆయిన తెలిపారు.

జంటనగరాల రైల్వే మార్గం

హైదరాబాద్, ఏప్రిల్ 16

సికింద్రాబాద్, హాస్పేట్‌సారంగపుర హైదరాబాద్ - సికింద్రాబాద్ డబుల్ లైన్‌మీద రైళ్ళ రాకపోకలు ప్రారంభమయ్యాయి

దక్షిణమధ్య రైల్వే జనరల్ మానేజర్ శ్రీ ఎ.యన్. కౌల్ ఒక యింటర్వ్యూలో యీ విషయాన్ని తెలియజేశారు.

జంటనగరాలలో రైళ్ళద్వారా వరదల రవాణా అధికం చేసేందుకు ఒక వర్క్ షాపును, వర్షకాలపు రూపొందించడం జరిగిందని శ్రీ కౌల్ వెల్లడించారు.

ప్రయాణీకులకు సౌకర్యాలను అధికం చేయటానికి, వరదల రవాణా పెరగటానికి గూడ్స్‌షెడ్‌ను హైదరాబాద్ నుండి బేగంపేట్ మార్చారని, హైదరాబాద్, సికింద్రాబాద్ యార్డులను మెరుగుపరచాలని ప్రయత్నిస్తున్నట్లు ఆయన సూచన ప్రాయంగా తెలియజేశారు. ఈ పథకాన్ని అమలుపరచటానికి రు 315 లక్షల వ్యయం పౌతుంది.

రైల్వే వారోత్సవాల సందర్భంగా ఒక యింటర్వ్యూలో వివరాలు తెలిపారు.

నక్సలైట్ ఖైదీలు

(1వ పేజీ తరువాయి)

వరకైన పైర్యవసరాయం విముక్తం అయినను రిమ్లికి తరలించబడినవో అయిన జీవితం ప్రమాదంలో పడుతుందని వదస్సు తెలిపింది.

శ్రీ నాగభూషణం సత్యనారాయణపై ఉరి శిక్షను వెంటనే రద్దు చేయాలని వదస్సు డిమాండ్ చేసింది. ఎపిర పార్టీలకు చెందిన 100 మంది పార్లమెంటు సభ్యులు యీ డిమాండ్‌ను బలపర్చారని యీ సదస్సు పేర్కొన్నది,

అఖిలభారత సదస్సు సన్నాహక కమిటీ సభ్యుడు శ్రీ మొహిత్ సేన్ రాష్ట్రసదస్సును ప్రారంభించారు. జాతీయ సన్నాహక కమిటీలో ఎగతిశల రాజకీయ పార్టీల ప్రతినిధులు. కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు, ప్రముఖ న్యాయవాదులు, రచయితలు పున్నారని శ్రీ మొహిత్ సేన్ చెప్పగలిగారు.

82 వేల మంది కైళ్ళలో పున్నారని, వారు అమానుషంగా హింసకుగురవుతున్నారని జాతీయ కమిటి నరిశీలనలో వెల్లడయిందని ఆయన తెలిపారు. నక్సలైట్ ఖైదీలకు వైద్య సహాయంకూడ అందించబడటంలేదని ఆయన అన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యస్. రాఘవులరెడ్డి ప్రసంగిస్తూ నక్సలైట్ల పిరుదలంతై పార్టీ ఎందుకు పొరపడ తీసుకున్నదో వివరిస్తూ ప్రజాస్వామిక కర్తవ్యంగా ఉద్యమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొనవలసిందిగా నక్సలైట్ విప్లవకారులన్నిటిని పిలవడంతై పార్టీ అన్ని రకాల త్యాగాలకు సిద్ధమవుతుందని ప్రకటించారు. ఈ ఉద్యమంలో పాల్గొనవలసిందిగా నక్సలైట్ విప్లవకారులందరిని పిలవడంతై పార్టీ ఎందుకు పొరపడ తీసుకున్నదో వివరిస్తూ ప్రజాస్వామిక కర్తవ్యంగా ఉద్యమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొనవలసిందిగా నక్సలైట్ విప్లవకారులందరికి పిలుపునివ్వడంతో పాటు అన్ని ప్రజాస్వామిక, ప్రజాతంత్ర శక్తులకూ ఆయన విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వం అనుసరిస్తున్న దుష్ట రాజకీయాలకు ప్రతిగా పోరాటాలను నిరోధించడానికి ప్రజాతంత్ర శక్తులన్నీ కృషి చేయాలనీ, పోలీసు బాధితులు అరెస్టయినవారి విడుదలకు ఉద్యమించాలనీ, నక్సలైట్ ఖైదీలు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులపై ప్రజలను చైతన్యపరచాలనీ, ఈ ఉద్యమం ద్వారా ప్రజాతంత్ర శక్తులన్నీ కృషి చేయాలనీ ఆయన అన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ పి.వి. రామారావు, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీ వి. నాగేశ్వరరావు, ప్రొఫెసర్ అంజయ్య మొదలు మరికొందరు ప్రసంగించారు

కార్యనిర్వాహక సభ్యులు శ్రీ కె. ఎస్. మహేంద్ర ప్రతిపాదించిన రెండు తీర్మానాలను సదస్సు ఆమోదించింది.

నక్సలైట్ ఖైదీల విషయంలో అత్యంత పాశవికమైన ప్రజా వ్యతిరేక మూలను నిర్మించటానికి అవిశ్రాంత కృషి చేయాలని రాష్ట్రంలోని ప్రజాతంత్రవాదులందరూ ముందుకు రావాలని ఒక తీర్మానం కోరింది. పోలీసులు పెట్టిన కేసులు తప్పనిసరిగా ఎత్తివేయాలని, వారిపై హింసకు గురిచేయటాన్ని అరికట్టాలని ఇలాంటి తర్వాత ప్రజాతంత్ర సూత్రాలను విరుద్ధమైనవనీ, అశాస్త్రీయమైనవనీ యీ తీర్మానం పేర్కొన్నది. నక్సలైట్ ఖైదీలను విడుదల చేయాలి, వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించాలని కోరింది.

భార్యాపిల్లలు దాటలు చేసుకుంటూ జైళ్ళలో పున్నవారిని వెంటనే విడుదల చేయాలి.

జాతీయ పదస్సులో పాల్గొనేందుకై త్రియుతులు యన్. రాఘవులరెడ్డి, రావి సుబ్బారావు ప్రొఫెసర్ అంజయ్యఖండుమురి, రాంభట్ల కృష్ణమూర్తి, గజ్జల యల్లారెడ్డి యన్ ఉమాదేవేశ్వరరావు, ఆహ్వాన సంఘ కార్యదర్శి ప్రతినిధులుగా పదస్సు ఎన్నుకున్నది

బాబా ఆటమిక్ రిసెర్చి సెంటర్

ఈ క్రింద తెలియపరచబడిన వివరంగా పెండ్లి భారత రాష్ట్రపతి తరపున ది హెడ్, సర్వీసెస్ మరియు స్టోర్స్ డివిజన్, బాబా అటమిక్ రిసర్చ్ సెంటర్, ట్రాంబేలోనికి కోరబడుతున్నవి. ఎ.డి.యస్. / టి.ఎ. అర్.సి / టి &సి./ 38 డ్యూ తేదీ 20.4.73 అన్ని రకాల స్టోర్స్‌ను గ్రేజర్ లోంబే లిమిటెడ్ మండి మ్యూనిసిపల్ వ్యూయర్ కాంట్రాక్ట్స్ / ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. హైదరాబాదుకు చేరవేయుట మరియు మరల వెనుకకు చేరవేయుటకు, ప్రభుత్వ డిపోలలో ఇరికుకి ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టరుగా ఉన్నవారికి మరియు ప్రస్తుత గాంధిన పరిమాణ వారి హెడ్‌క్వార్టర్లు బొంబాయిలో ఉండి వారి స్వంత లారీలో రెండు రాష్ట్రాల మధ్య తిరుగుటకు వెళ్ళిట్లు పుండి హైదరాబాదులో శాఖలేని ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పెండ్లు దాఖలుచేయుటకొరకు రు. 10/- లు కాంట్రాక్టుకు పంపబడింది మరియుకు రు. 0.50 రెజిస్ట్రేషన్ అకౌంట్ ఆఫీసర్ (పి), బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్, మహాలక్ష్మి బిల్డింగ్, వాల్టన్‌రోడ్, బొంబాయి - 1 వారి మండి అదివారాలు తప్ప అన్ని రోజులలో ఉదయం 10 మంది మధ్యాహ్నం 1 వరకు పొందవచ్చును. పెండ్లు పైన తెలిపిన రోజు పాయింట్రము 3 గంటలవరకు తీసుకొని అదేరోజు సా॥ 4 గం॥ తెరువబడును.

తక్కువ లేదా ఎ పెండర్లైనా పార్టీగానీ లేదా పూర్తిగానీ ఎట్టి కారణం తెలుపకనే నిరాకరించు అధికారం కలదు.

davp 645 (8) 73

DGS&D

DIRECTORATE GENERAL OF SUPPLIES & DISPOSALS
DISPOSAL WING: COMMODITY SECTION

1973 ఏప్రిల్ నెలకు

టెండరు కార్యక్రమం

వ. నెం.	టెండరు నెంబరు	స్థలం	స్టోర్సు	ఓపెన్ చేసే తేదీ	అవధు తేదీ
1.	డి.జి.యస్.& డి/ యం.యం. హెచ్/ 537106/13 తేది 28-2-73	ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాట్నా	కట్టర్ కెమికల్ డేగర్ స్పేర్ పార్టులు	24.4.73	23.6.73
2.	డి.జి.యస్ & డి/ పి.పి.యం / 543990/16 తేది 27-3-73	ఎడిజ్జు. హెచ్. వెలాక్ వర్క్ న్యూఢిల్లీ.	ఎలక్ట్రికల్ స్పేర్స్ ఫర్ కానర్ సెంగిన్ కండక్టర్ & కేబుల్ 2 కండక్టర్ (కానర్) మొ॥	25-4-73	26-6-73
3.	డి.జి.యస్ & డి/ 507588-537/18 తేది 28-3-73	పి.వి.డి ఢిల్లీ కన్సాల్	డైమండ్ బ్రాకెట్లు 9	26-4-73	26-6-73
4.	డి.జి.యస్.& డి/ యం.యం. హెచ్/ 537108/69 తేది 20-3-73	నావల్ ఎయిర్ స్టేషన్ కొచ్చిన్	105 లో పీస్ మరియు అంపియన్ ఎయిర్ క్రాఫ్ట్ నెం-1 118లో ఫైర్ ఫైట్ ఎయిర్ క్రాఫ్ట్ నెం-1	27-4-73	27-6-73
5.	డి.జి.యస్.& డి/ యం. యం. హెచ్/ 537107/20 తేది 25-2-73 మరియు డి.జి.యస్ & డి/ యం. యం. హెచ్/ 537107/20 తేది 9-3-73.	భారత నియంత్రణ మిండ్ బొంబాయి మరియు పెలికాన్ ఫ్రెజర్ హార్.	అల్యూమినియం బ్రోంజ్ డ్రాన్ (కోర్సు & ఫైన్) మరియు టింగ్ డ్రాన్ బిల్లు	26-4-73	28-6-73

పెండ్లు పై పేర్కొన్న ఈ క్రింది అడ్రసుకు పైన తెలిపిన ఆయా తేదీలలో పాయింట్రము 2.30 కు చేరాలి. మరల అవి పాయింట్రము 3 గంటలకు తెరువబడును. ఒక్కొక్క పెండరుకు 2 డిపాజిట్ రిసిప్టులు అవసరమని పంపాలి ఒకటి పెండరు విలువలో 5 శాతం ఎర్నెస్టుమనీగాను, రెండవది 5 శాతం పెండరు విలువ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద అయితే గరిష్ట విలువ 1 లక్ష మించరాదు. స్టోర్స్ వివరాలు, అమ్మకపు మరుతులు, చూడటానికి పెర్మిషన్ వివరాలు మొ॥ వాటికొరకు పెట్టి ఒక టికి రు. 6/- లు నగదు లేక మనియార్డరుద్వారా క్యాషియర్, డి. జి. యస్. & డి, న్యూఢిల్లీ, సప్లయిస్ మరియు డిస్పోజల్స్ డైరెక్టర్ కలకత్తా, బొంబాయి, మద్రాసు కార్యాలయాలలో చెల్లించాలి.

పెండరు ఫారము తిరిగి ఇవ్వబడదు పెండరు పెట్టిన మార్పులకు వీలులేదు.

అన్ని అమ్మకాలు ఇప్పుడు ఎలా ఉన్నవో అలాగే జరుపబడును.

ఆసక్తిగల పెండరు దారులతో బహిరంగా చూడబడును. వక్రమంగాలేని పెండర్లు అంగీకరింపబడవు.

ఎట్టి కారణము తెలుపకనే ఏ ఆఫర్నైనా లేదా అన్ని ఆఫర్లు నిరాకరించు అధికారము డి. జి. యస్. & డి. వారికి గలదు.

davp 73/45

DGS&D
Parliament Street, New Delhi.

ఆసియాదేశాల్లో చీలికకు చైనా ప్రయత్నాలు

ప్రావా నిశిత విమర్శ

మాస్కో, ఏప్రిల్ 15

బాన్-బంగ్లాదేశ్ పాకిస్తాన్ మధ్య వరుసలుదాలను చెడగొట్టి ఆసియా దేశాలను మధ్య అనైక్యతనుప్రేరేపించేదానాన్ని చైనా చేపట్టడాన్ని కొనసాగిస్తున్నదని ప్రావ్దా అంతర్జాతీయ సమీక్షపై సమీక్షలో విక్టర్ మాయెవ్‌స్కీ పేరుగల విమర్శించారు.

ఆసియా-పసిఫిక్ సోషియల్ యూనియన్ మధ్య సహకారాన్ని నిరోధించడానికి యూరప్ ఒప్పందాన్ని అడ్డంకొట్టేందుకుకూడా చైనా ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు.

లోక్యో జరిగిన ఎకోప్ సమావేశాన్ని సోవియట్ వ్యతిరేక వేదిగా ప్రచారానికి చైనా వినియోగించుకోవాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటికు దాటడం కొట్టేయడం ప్రయత్నిస్తున్న అత్యంత అవినీతిపరులకు చైనా సహాయం లభిస్తుందని ఆయన ఎత్తిచూపారు

ప్రధానికి మళ్ళీ భుట్టో ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

పాకిస్తాన్‌లో పర్యటించవలసిందిగా ప్రధాని శ్రీమతి గాంధీకి అధ్యక్షుడు భుట్టో మళ్ళీ విజ్ఞప్తి చేశారని పాక్ రేడియో నేడు తెలిపింది.

బంగ్లాదేశ్ గవర్నర్ అక్బర్ జుల్ఫికర్ అలీ ఇచ్చిన విందులో ఆయన ప్రసంగించారు.

ఈ ప్రాంతంలో శాంతి ప్రయోజనాల దృష్ట్యా రెండు దేశాల మధ్యనున్న విరోధాల విషయాలు పరిష్కారానికి శీఘ్రంగా చర్చలు జరపాలని భావిస్తున్నట్లు భుట్టో చెప్పారు

"నే విన్నట్లేక బాన్ నేనాను ఇక పాకిస్తాన్ రావలసినదంటు శ్రీమతి గాంధీకి అన్నారు. యుద్ధ కైదీల సమస్యకు కాలు అక్కడిని ప్రాధాన్యత ఇస్తాము. కాని ఈ విషయంలో తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలింది పెద్ద ముఖ్యమైన రిజిస్ట్రేషన్లు, ఇప్పుడు ఒకేసారి మంత్రి అయిన అయిన సహాధ్యక్షుడు పదులలో చేయడంలో పాకిస్తాన్ ప్రకటించిన సమస్యాత్మకాన్ని తాము అర్థం చేసుకోవాలి అని భుట్టో చెప్పారు.

హజారీబాగ్‌లో 24 గంటల కర్ఫ్యూ

పాట్నా, ఏప్రిల్ 15

నేటి పాయింట్రము నుండి హజారీబాగ్ పట్టణంలో 24 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

హజారీబాగ్‌లో కత్తిపోట్ల సంఘటన జరిగి ముగ్గురు మృతి చెందడం, 6 గురు గాయపడడం అనంతరం కర్ఫ్యూ విధించారు.

గత గురువారం నాడు రెండు కులాల మధ్య జరిగిన ఘర్షణలు నమోదయింది నేటి పర్యవసానం జరిగాయి

జపాన్‌పై నిషేధం ఎత్తివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

మిత్రవారు, మరణాల పాపి అయిన ఇమాఎస్ ఎ ఇస్లామిని బ్రిటిష్ ఆఫ్ ఆనే పంజ్ పై నిషేధాన్ని ఉపసంహరిస్తున్నట్లు టోలో నేడు కరాచీలో ప్రకటించారు పాక్ రేడియో ఈ విషయాన్ని తెలిపింది.

గోధుమ-తృణ ధాన్యాల ధరలు

షింధే ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

గోధుమ, తృణ ధాన్యాల సేకరణ ధరలను ప్రస్తుతానికి పునర్ నిర్ణయించేది లేదని నేడు లోక్‌సభలో ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎస్.సింధే వ్రాతపూర్వక సమాధానమిచ్చారు.

దేశవాళీ ఎర్రగోధుమ క్వింటాల్ రు. 71 నుండి 74 వరకు, ఇతర రకాల ధర రు 76, మేలురకం గోధుమధర రు. 82, పప్పు రు. 60, జొన్నలు రు 53, రాగులు 57, కొర్రలు రు. 50 లుగా పరిమితం చేయబడినదని ఆయన అన్నారు.

విదేశీ శక్తుల కుట్రలు

ప్రధాని హెచ్చరిక

ఢిల్లీ, (ఒరిస్సా), ఏప్రిల్ 15

భారతదేశం పొరుగువారంతా కాకూడదని బలిష్టంగా తయారు కాకూడదని విదేశీ శక్తులు దేశంలో విచ్ఛిన్నకర శక్తులు కుట్రలు పాల్గొన్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ హెచ్చరించారు.

దారిద్ర్యదేశం పొరుగున్న విదేశాలపై అతి ప్రభావితమైనదని వాపోతున్న కొన్ని పత్రికలు విడిచిపెట్టిన, అభివృద్ధిచెందిన దేశాలు బాగా, కుశ, మత, ప్రాంతీయ తత్వాలతో బయటపడుతున్న విచ్ఛిన్నకర విధానాలను ప్రోత్సహిస్తున్నాయి అని విదేశీ శక్తులు భారతదేశంలో స్వార్థపరవర్గాలకు తోడ్పడుతున్నాయని అమె విమర్శించారు.

రాష్ట్రాభివృద్ధిని కుంటుపరచిన వాయుకులు

ఒరిస్సాలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా తుమ్మక్కు అయిన వాయుకులే రాష్ట్రాభివృద్ధి కుంటుపడడానికి కారణమని ప్రధాని విమర్శించారు.

గత 25 ఏండ్లుగా వారే నాయకులుగా వున్నారు. నేనుగాని, శ్రీమతి శకపతిగాని అధికారంలో లేము. వచ్చే ఎన్నికలలో ప్రజలు తప్పనిసరిగా వారిని ఓడించగలరని ప్రధాని కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసు నాయకులు తమ మధ్య అభిప్రాయ భేదాలను సమర్థించి అభివృద్ధి నిరోధక శక్తులను తుడిచివేయాలని అమె పిలుపునిచ్చారు

కాంగ్రెసు దృష్టిని మళ్ళించడంలోనూ ప్రాంతీయ లాభాలను అభివృద్ధి నిరోధక శక్తులు రెచ్చగొడుతున్నాయని, ఇతర విధాలైన యిబ్బందులను సృష్టిస్తున్నాయని అమె విమర్శించారు

మరొక ఎరువుల కర్మాగారం

ఒరిస్సాలోని నరదిన్ వద్ద మరొక ఎరువుల కర్మాగారాన్ని నిర్మించడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బహిరంగ సభలో ప్రకటించారు.

ఒరిస్సాలోని రూర్కెలావద్ద ఒకఎరువుల కర్మాగారం వున్నది. తెల్చార్‌వద్ద ఒక కర్మాగారం నిర్మాణంలో వున్నది. ఐ కీడీలో మరొక కర్మాగారం నెలకొల్పితే మూడవది అవుతుంది.

రూర్కెలా కార్మికులకు పూర్తి జీతం అనంతరం ప్రధాని రిక్షా అయిదారికి వెళ్ళారు. ఆమెతోపాటు శ్రీ పటేల్ సింధీకరణతి కూడా రిక్షా వెళ్ళారు.

సిండికేట్‌తో చర్చలకు ఎస్.పి. సన్నద్ధత

ఉమ్మడి పోరాటంకొనసాగుట

పాట్నా, ఏప్రిల్ 15

జాతీయస్థాయిలో ప్రత్యామ్నాయ ప్రజాతంత్ర కేంద్రం ఏర్పడడానికి కృషి చేయాలని సమావేశంలో సిండికేట్ నిర్ణయించిన సమస్యలపై అంతర్ పరిశీలనలు, అధికారులు, గోదుమల సేకరణలు, విద్యుత్ అంశాలపై కరువు పోరాటంలో అనేక విషయాలపై తమతో చర్చించవలసిందిగా ప్రతిపాదించారని సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్ ప్రకటించారు.

కొన్ని ప్రత్యేక సమస్యలపై తమ పార్టీ అభ్యర్థనలు నిర్వహించాలనుకుంటున్నవి నిర్ణయాలు తీసుకోవలసిన కారణంగానే కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతున్నదని శ్రీ ఛెహ్వాంకెల్ అన్నారు.

భారత్‌కు కొత్తగా 43 నౌకలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

వివిధ దేశాల నుండి మొత్తం 43 నౌకలకు బాస్ ఆర్డర్లు పంపింది. వాటిలో యీ సంవత్సరం 17 నౌకలు వస్తాయని వి రాస్తున్నట్లు నౌకా రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ లోక్‌సభలో చెప్పారు ఈ కొత్త నౌకలు రావడంతో భారత నౌకల కోటా 6 లక్షల టన్నులు రవాణా చేయగల్గుతామని ఆయన చెప్పారు.

రు. 7.3 లక్షల వస్త్రాలు, టెలివిజన్ పట్టివేత

బొంబాయి ఏప్రిల్ 16

దాదాపు రు 7.3 లక్షల విలువచేసే విదేశీ టెలివిజన్ పెట్టెలు, వస్త్రాలను విస్తృత కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు

సెంట్రల్ బొంబాయిలో ఒక అద్దెకిచ్చిన దొంగతనంగా వస్త్రాలను రవాణా చేస్తుండగా కస్టమ్స్ అధికారులు అరెస్టు చేసారు.

ఎరువుల అక్రమరవాణాపై నివేదిక : పరిశీలిస్తున్నటు లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఒక రాష్ట్రంనుండి మరో రాష్ట్రానికి అక్రమంగా ఎరువులను రవాణాచేయడాన్ని నిషేధించే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ సింధే తెలిపారు

చక్కెర ఉత్పత్తి అధికం

ఈ సంవత్సరం చక్కెర ఉత్పత్తి పెరిగింది, గత సంవత్సరపు మొత్తం ఉత్పత్తి 31 లక్షల 11 వేల టన్నులకాగా ఇప్పటికే ఈ సంవత్సరం ఉత్పత్తి దాన్ని మించింది.

16 లక్షల టన్నులకు ఈ నెల ఉత్పత్తి అంటుందని మిగిలిన అంతకు వేళారు. అలా కూడా మరిచి ఉత్పత్తి జరగవచ్చని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షేక్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

పంజాబ్ ఆహార సంస్థ గోదాంలో దొంగతనం

ఎంజాల్‌లోని పరోక్షాలు, పరిధి కోట్ జిల్లాలో ఆహార సంస్థ గోదాంలో 818 క్వింటాళ్ల గోధుమలతోపాటు 818 క్వింటాళ్ల ఆహారధాన్యాలు దొంగిలించబడ్డాయని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ సింధే లోక్‌సభలో దృవీకరించారు.

ఈ కేసులపై దర్యాప్తు జరుగుతోంది ఈ కేసులతో సంబంధంగానూ పరోక్షంగానూ సంబంధముండని ప్రోత్సహిస్తూ దర్యాప్తులో తెలిసి కొందరు అధికారులను పనిచేయని చేసినట్లు ఆయన తెలిపారు.

కృష్ణా జిల్లాలో యూరియా సరఫరా

మచిలీపట్నం, ఏప్రిల్ 15

కృష్ణాజిల్లాలో ఈ నెల మరొక 1411 మెట్రిక్ టన్నుల యూరియాను కలెక్టరు శ్రీ వేణుగోపాల్ ఉత్తర్వు చేశారు ఇప్పటి దాకా నేడు తొలకు ఉత్పత్తిదారు చెక్కు ప్యాకర్ యజమానులు. సమస్యాత్మక అధికారుల సమావేశాన్ని ఆయన ఎన్నికలు చేశారు. ఉత్తర్వు ఇచ్చిన 1411 మెట్రిక్ టన్నుల యూరియా నేడు రెండవ విడతలో సరఫరా చేస్తారు.

జిల్లాలో తొలకు పంటకు ఎకరానికి ఒక సంచి (50 కిలోలు) యూరియా చొప్పున 1411 మెట్రిక్ టన్నుల యూరియాను వ్యవసాయ రీరోలు గత మాసంలో సరఫరా చేశాయి

దేశంలో 547 టి. బి. ఆస్పత్రులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 547 టి. బి. ఆస్పత్రులు ఎనిమిదున్నాయని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ధారీశ్వర్ చెప్పారు.

జిల్లా అంతటా టి. బి. నివారణ కార్యక్రమాలను చేపట్టేందుకుగాను ప్రతిదీ 218 కేంద్రాలను జిల్లా టి. బి. కేంద్రాలుగా స్థాయి పెంచడం జరిగింది.

టాక్టర్లపై పన్నులు తగ్గింపు యోచన

లోక్ సభలో షింధే వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దిగుమతి చేసుకొనే ట్రాక్టర్ల పరిధిగా లపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం, స్వదేశీ ట్రాక్టర్లపై ఎక్సైజ్ సుంకం రద్దు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ షింధే నేడు లోక్‌సభలో ఈ విషయం చెప్పారు ట్రాక్టర్లపై అమ్మకం పన్నుల్ని తగ్గించే విషయం పరిశీలించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని ఆయన తెలిపారు

అనేకమైన పన్నులు, సుంకాలవల్ల, కొన్ని రాష్ట్రాలలో కరువు పరిస్థితులు, వరదల హెచ్చరికలు కల్గుచేస్తాయి. అన్నిటి సుంకాలలో అత్యధికం, ఘాటైన పరిమితి చట్టం ప్రతిపాదన వీటన్నిటి దృష్ట్యా ట్రాక్టర్లకు డిమాండ్ తగ్గిందని షింధే తెలిపారు

జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 16

తమ పిలుపు ప్రకారం కళాశాలలు పిల్లలకు ఇంటర్నెట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ కార్యవర్గం విమర్శించింది

కార్యవర్గం గత పాయింట్రము అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. వి. రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశమయింది

గత మూడు సంవత్సరాలుగా యింటర్ పెండ్లు విడుదల చేయలేదు. పరీక్షలకు రెగ్యులరైజ్ చేయలేదని ప్రభుత్వాలు ఉద్యోగాలకు సంబంధించిన చేతనాను ఇంతవరకు యూపొందించలేదని కార్యవర్గం విమర్శించింది

కోర్సు కమిషన్ సిఫార్సులు ప్రకారం తమకు రు. 700-1100 స్కేలును మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కేరళ ఉపఎన్నిక

జనసంఘ్ నిర్ణయం

కొచ్చిన్, ఏప్రిల్ 16

కొంగొట్టి నియోజక వర్గం నుండి కేరళ శాసనసభకు జరగనున్న ఉప ఎన్నికలో పాల్గొనకూడదని రాష్ట్ర జనసంఘ్ నిర్ణయించింది.

ఉపఎన్నిక పోలింగ్ ఏప్రిల్ 18 న జరగనున్నది.

శ్రీ మహమ్మద్ కోయా లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయినందున ఈ ఉప ఎన్నిక అవసరమయింది.

తమిళనాడుకు వైమోసారు విద్యుత్

మద్రాసు, ఏప్రిల్ 15

తమిళనాడుకు నెలకు 750 వేల యూనిట్ల విద్యుత్ సరఫరా చేయటానికి మైసూరు ప్రభుత్వం అంగీకరించింది.

ఈ విద్యుత్ అంతా దక్షిణ గ్రిడ్ స్టేషన్ ద్వారా మద్రాసు నగరానికి సరఫరా అవుతుంది.

చిట్టగాంగ్ రేవు పూర్తిగా పునరుద్ధరణ

సంవత్సరంపాటు సోవియట్ బృందం నిరంతర కృషి ఫలితం

ఢాకా, ఏప్రిల్ 16

సంవత్సరం పాటు సోవియట్ బృందం నిరంతరంగా కృషి చేసిన ఫలితంగా బంగ్లాదేశ్‌లోని ప్రధాన ఓడరేవు అయిన చిట్టగాంగ్ పోర్టు పూర్తిగా పునరుద్ధరణ అయింది.

ఈ రేవును మరమ్మతు చేసేందుకు వచ్చిన యంత్రాలతో సముద్రంలో సోవియట్ బృందం పని ఇచ్చిన తమకు పైగా పోతలు, పడవలను, సోవియట్-బంగ్లాదేశ్ స్నేహానికి చిహ్నంగా బంగ్లాదేశ్‌కు బహూకరించడం జరిగింది.

ఈ విధంగా అందించిన వస్తువు మొత్తం పదిన తొమ్మిదికోట్ల రూపాయల విలువైనదిగా వుంటుంది.

davp 645 (8) 73

ఫారం S.T.U.

స్కీము నెం. 72/73

[రూలు 315 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల నిబంధనలు 1964]

నైపుణ్యంగల తగినంత అర్థికంగా, సక్రమంగా సమన్వయించబడిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీస్‌ను కల్పించటానికి వీలుగా ప్రజాప్రయోజనాలదృష్ట్యా క్రింద తెలియజేయబడిన షెడ్యూలు-I లోని ఏరియా/రూటులకు సంబంధించి రోడ్ ట్రాన్స్‌పోర్టుసర్వీసును ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడిపించబడాలని రోడ్ ట్రాన్స్‌పోర్టు సంస్థ అభిప్రాయపడుతున్నది.

అందుకోసం క్రింద పేర్కొనబడిన షెడ్యూలు-II లో స్టేట్ ట్రాన్స్‌పోర్టుసంస్థ తయారుచేసిన ఒక స్కీము 1939 మోటారు వాహనాల చట్టం 68.సి సెక్షన్ క్రింద కోరబడినట్లు ప్రజలకు సమాచారము అందించేందుకై యిది ప్రచురించబడింది.

షెడ్యూలు I

1. స్కీము ప్రతిపాదించిన ఏరియా లేక రూటు.	గుంటూరు - చిలకలూరిపేట.

షెడ్యూలు II

1. రూటు (ప్రారంభ కేంద్రం, గమ్యం మధ్యగల ముఖ్యమైన కేంద్రాలు మరియు రూటు పొడవు).	గుంటూరు - చిలకలూరిపేట (వయా) ప్రత్తిపాడు, గొట్టిపాడు, ఇలాది, జగ్గాపురం. యర్లపాడు (48 కి. మీ.)
2. బస్ సర్వీసు లేక మోటారు సర్వీసు మోటారు సర్వీసైనట్లయితే అర్థనరి సర్వీసు లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసు.	స్టేజ్ క్యారేజి మోటారు సర్వీసులు, అర్థనరి సర్వీసులు.
3. ఇతర వ్యక్తులతో పూర్తిగాకాని లేక పాక్షికంగాకాని లేక ఏదైనా వంబంధం లేకుండా స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థ నిత రూటులను నడుపు తలపెట్టిన స్టేజ్ క్యారేజీల సంఖ్య.	ఈ క్రింది నోటీలో తెలియజేయుచుండిన మినహా ఇతర వ్యక్తులతో పూర్తిగా ప్రమేయం లేకుండా 4 రాయలసీమ జిల్లాలను విభజించాలని ప్రతిపాదించబడింది.
(ఎ) డైరెక్టు	పెద్దూరు నట్టి క్రింద నియమించినది.
(బి) కాంపోజిట్	31 మంచి 14 స్టేజ్లు కాంపోజిట్.
4. ఇతర వ్యక్తులతో పూర్తిగాకాని లేక పాక్షికంగాకాని లేక ఏదైనా వంబంధం లేకుండా స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థ నిత ఒక్కొక్క రూటులో నడుపు తలపెట్టిన ట్రిప్పుల సంఖ్య.	ఈ క్రింది నోటీలో తెలియజేయుచుండిన మినహా ఇతర వ్యక్తులతో పూర్తిగా ప్రమేయం లేకుండా 4 రాయలసీమ జిల్లాలను విభజించాలని ప్రతిపాదించబడింది
5. వేహికల్స్ నడుపుటకు ప్రతిపాదించబడిన పైములు.	పైములు నట్టి క్రింద నియమించినది.
6. సర్వీసు నిర్వహణకు ప్రత్యేక పంబంధాలలో నడపా చేయుటానికి రిజర్వులో వుంచ తలపెట్టిన స్టేజ్ క్యారేజీల సంఖ్య	సర్వీసు నిర్వహణకు కారణమైన మొత్తంలో 12% శాతం ప్రత్యేక పంబంధాలలో నడపాలి రిజర్వులో ఉంచబడినది
7. వాహనాలకు హౌసింగ్ రిపేర్లు మెయింటినెన్సు కొరకు చేయబడిన ఏర్పాట్లు.	ఇప్పుడున్న మరియు ప్రపోజ్ చేయబడిన ఎ. సి. యస్ ఆర్. టి. సి. డిపోలలో వాహనాల హౌసింగ్, మెయింటెనెన్సు మరియు రిపేర్లకు ఏర్పాటు చేయబడినది.
8. ప్రయాణీకుల సౌకర్యం సౌఖ్యాల కొరకు చేయబడిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాన్స్ కేంద్రాల వద్ద బస్ స్టేషన్లు మరియు దారి ప్రక్క షెల్టరు నిర్మించడాని తలపెట్టబడినది. దీనికి అదనంగా ముఖ్యమైన నిలాలలో వేసవిలో త్రాగేనీటి సౌకర్యాలు ఏర్పాటు చేయబడినవి.
9. రూటులో సర్వీసులకు వంకరదిండిన స్టైంపేలుద్వారా ఎక్కువమంది ప్రదర్శించ వంకర్చించిన సౌండులు మరియు హోర్డింగులు లేకుండిన ఏర్పాట్లు.	బస్ స్టాండులు నిర్మించాలని వంకర్చించిన ప్రధాన కేంద్రాలవద్ద స్టైంపేలులు లోపల ప్రదర్శించబడతాయి
10. ప్రయాణీకులకు అదనంగా అగేజి తీసుకువెళ్ళటానికి అనుమతించాలి అని వంకర్చించబడినదా,	ప్రయాణీకులకు దారి వ్యక్తిగత అగేజికి అదనంగా వార్తా పత్రికల పార్సిళ్ళు వ్యక్తులు వెంటదాని పార్సిళ్ళు మరియు పోస్టరీ మెయిల్ వంటివి అనుమతించి ఇవ్వడము.
11. స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థ నడుపుదలని తలపెట్టిన ఏవయినా ఇతర సమాచారం.	— —

ప్లేస్ : గుంటూరు.

డి 2-4-73.

(సం.) యం. ఆర్. బాజి,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థ).

హైదరాబాద్ - 20.

ఈ స్కీము ఇతరరాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సంస్థలకు వర్తించదు. ప్రచురితమైన లేక ఇదివరకే తెలియజేయబడిన రూటులో 8 కిలోమీటర్లకు తక్కువ లేకుండా ఓవరీ లాపింగ్ కలిగిన రూటు అని మెమిషిన్ లేక బస్ సర్వీస్ దేనికైనా ప్రైవేటు క్యారేజి పర్మిట్లున్న వ్యక్తులకు ఈ స్కీము వర్తించదు

స్కీము నెం. 72/73కు అనుబంధం

గుంటూరు - చిలకలూరిపేట (వయా) ప్రత్తిపాడు, గొట్టిపాడు, ఇలాది, జగ్గాపురం, యర్లపాడు.

ప్లేసులు		1	2	3	4
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
గుంటూరు	పోక	8.00	9.45	13.00	17.15
ప్రత్తిపాడు	రాక	8.40	10.25	14.10	18.55
	పోక	8.45	10.30	14.15	17.00
గొట్టిపాడు	పోక	8.51	10.40	14.25	18.10
చిలకలూరిపేట	రాక	7.30	11.15	15.00	18.45
	పోక	7.45	11.30	15.15	19.00
గోటిపాడు	పోక	8.20	11.05	15.50	19.35
ప్రత్తిపాడు	రాక	8.30	12.15	16.00	19.45
	పోక	8.35	12.20	16.05	19.50
గుంటూరు	రాక	9.15	13.00	16.45	20.10

తమిళనాడు కాంగ్రెస్ నిర్ణయంపై విమర్శ

శ్రీ కళ్యాణసుందరం ప్రకటన

మదురై, ఏప్రిల్ 15

దిండిగల్ ఉప ఎన్నికకు తమ అభ్యర్థిని నిలబెట్టడానికి తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గం కమిటీ నిర్ణయం తీసుకున్నదన్న వార్త నిజమే అయితే, అది ఆ పార్టీ గతంలో చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించడమే కాగలదని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కళ్యాణసుందరం నిడిక్కుడి పత్రికా సమావేశంలో స్పష్టీకరించారు.

ఆ నిర్ణయాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ ఆమోదించక పోవచ్చునని కొందరు వ్యక్తం కొర్కెలకారణం పార్టీ ప్రతిష్ఠను తన ప్రతిష్ఠను నిలిపెట్టారాని ఆమె అనుమతించక పోవచ్చునని ఆయన అన్నారు.

దిండిగల్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిని నిలబెట్టనట్లయితే అది అభివృద్ధి నిరోధకశక్తులకు సాయపడినట్లే అవుతుందని అన్నారు ఎం. కె అభ్యర్థిని ఇలా నిలబడడానికి తమ పార్టీ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని శ్రీ కళ్యాణసుందరం స్పష్టీకరించారు.

ఆ విలేకరుల సమావేశంలో అన్నాడి. ఎం. కె ప్రజాస్వామీకరణ చేయాలనుకున్నట్లయితే దేశంలోని కాంగ్రెస్ ఎం. కె ను ఓడించే అవకాశాన్ని కూడా ఆ పార్టీకి కల్పించాలని ఆయన అన్నారు.

మదురై కలెక్టర్ బదిలీకి విజ్ఞప్తి

దిండిగల్ ఉపఎన్నిక నష్టంగా జరగకుండా మదురై జిల్లా కలెక్టరును తక్షణమే బదిలీ చేయాలని డి. ఎం. కె పార్టీ తమిళనాడు శాసనసభలో మెమొరాండం సమర్పించుకుందని ఆయన తెలిపారు.

ఉలా కలెక్టరు నిర్వహించే సభల్లో, సమావేశాలలో రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్నట్లు తమకు వార్తలు అందుతున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

మద్రాసు, ఏప్రిల్ 15

దిండిగల్ లోక్‌సభ ఉప ఎన్నికకు తమ పార్టీ అభ్యర్థి పోటీ చేయడానికి అనుమతించనందుకు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డును అభ్యర్థించేందుకు తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది.

విజయవాడ ప్రజాప్రదర్శన జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 16

ధాన్యం బోనస్ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని, అక్రమదరలు తగ్గించాలని, రాష్ట్రసమైక్యతను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ యీ నెల 22 వ తేదీన విజయవాడలో జరుగ తలపెట్టిన ప్రజా ప్రదర్శనలో వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు పిలుపు ప్రకటనలో పిలుపిచ్చారు.

శ్రీ కోండ్రు సుబ్బారావు ప్రకటన పూర్తి పాఠం యీ క్రింది విధంగా వున్నది:

ఈ నెల 22 వ తేదీన విజయవాడలో, ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, దరలు తగ్గించుట భూ సంస్కరణల అమలును వెంటనే అమలు పరుచుటకు రాష్ట్ర సమైక్యతను కాపాడుటకు ప్రభుత్వాలపైన ప్రజాప్రదర్శన జరుగుతున్నది.

మిల్లు యజమానులు, పెద్దవ్యాపారస్తులు, నిత్యావసరాలు పెంచివేస్తూ ప్రజలు, ముఖ్యంగా బీదప్రజలు ప్రాణకలేని పరిస్థితులు కల్పించారు ప్రభుత్వ విధానాలుకూడా అందుకు తోడ్పడినవి. ప్రత్యేకాంధ్ర పోరాటం పేరిట ప్రజలను అనేకరకాలుగా గురిచేయుట పేరిట మిల్లర్లు అక్రమ ధాన్యం వ్యాపారం పల్లె మరింత దరలు పెరుగ తోడ్పడినవి.

ధరలు పెరుగుదల

ప్రతి సంవత్సరం వరుసగా ఆహార వస్తువుల ధరలు మంచంగా వుండే సీజనులో అనగా జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో దరలు ఎన్నడూ లేనంగా పెరిగినవి, మార్చి నెలలోనే అక్కుళ్ళ ధాన్యం రు. 5లు ఇక నూనెలు, పప్పులు, గుడ్డలు ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగాయి

ఈ పరిస్థితులిలా వుండగా రాయలసీమ ప్రాంతంలోనూ, తెలంగాణా ప్రాంతంలోనూ ఆంధ్రలో మెట్టప్రాంతం ప్రకాశం విశాఖజిల్లాల్లోనూ అనగా రాష్ట్రంలో అత్యధిక ప్రాంతంలో కరువు పరిస్థితులున్నవి. కొంత వరకు వస్తున్న దెల్టాప్రాంతంలో కూడా గత సంవత్సరం మండి ఎనుల రోజులు తగ్గినవి. పుష్కలమైన కరువుప్రాంత ప్రజల వలసల్లో టూస్వాములు వేతనాలు బాగా తగ్గిందాయి. ఫలితంగా వ్యవసాయకార్మికులు అధికధరలు, తక్కువవేతనాలతో సమతమవుతూ కూడా అప్పులతో కాలం గడుపుతున్నారు. దెల్టా ప్రాంతం అనే పేరుతో ప్రభుత్వం వీరి విషయం పట్టించుకోకుండా పూర్తిగావదలివేస్తున్నది

ఇక కరువుకు గురుయగుతున్న ప్రాంతాలలోని వ్యవసాయ కార్మికుల విషయంకూడా ప్రభుత్వ ఆదరణ నామమాత్రంగానేవున్నది. కోట్లు రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు లెక్కలు కల్పిస్తూవుంటవి. కరువు సమస్య పరిష్కారం కాదు., ప్రభుత్వ విధానంవల్ల అక్కడి ప్రజలకు కలిగిన ప్రయోజనం కూడా లేదు. దత్తమాత్రం కంట్రాక్టర్లకు అధికారులు ఎంపాయితీ సమీకులకు వుపయోగపడుతున్నది, ప్రజలకు ఎమార్గం లేదు యీ ప్రాంతాలలో దొంగ వ్యాపారులు విచ్చలవిడ్డంగా దరలు పెంచి అమ్మడే కిలో బియ్యం రూ 1.50 నుండి 2.00 వరకు అమ్ముకున్నారు. మిగతావస్తువుల దరలు యింకా రెండింతలు వున్నవి, నిలువెత్తి సమస్యల్ప ప్రాంతాలలోనూ కిలో అమ్మకాలు బియ్యం 1.30 పైచిలుకు, పప్పులకాలు యింకా యెక్కువగానే వున్నవి ఇప్పుడే ఇలా వుంటే యింకా ముందు ఎలావుంటుందో నని ఆందోళన చెందుతున్నారు ప్రజలు. ఈ పరిస్థితులలో అనేక గ్రామాలలో ప్రజలు త్రాగటానికికూడా మంచినీళ్ళులేక బాధపడుతున్నారు.

ధాన్యం,గోదుమ వ్యాపారాన్ని ప్రైవేటు వ్యాపారస్తులనుండి స్వాధీనం చేసుకోవలసిన ప్రభుత్వం నిర్ణయించినా ఒక్క గోదుమ వ్యాపారాన్నే స్వాధీనంచేసుకుంటు. మనకు ప్రధానంగా కావలసింది ధాన్యం వ్యాపారం స్వాధీనం చేసుకోవటంవల్లనే ప్రజలకు తిండిగింజలు అందించుట సాధ్యపడుతుంది. లేకుంటే యీ పరిస్థితులను వినియోగించుకొని పెద్దవ్యాపారులు,మిల్లర్లు టూస్వాములు ప్రజల ప్రాణాలను బలిగొంటూనుండటం పట్టి సందేహం లేదు ప్రజలకు అందుబాటులో వుండేటట్లు ధరలు తగ్గించాలి ప్రభుత్వం వాస్తవం విలువలను, ఇతర అవసరవస్తువులను బైటకు తీయుట వల్లనే వాటిని అదుపులో పెట్టడం సాధ్యపడుతుంది.

భూ సంస్కరణలు

భూసంస్కరణల చట్టం ఆమోదించబడి రాష్ట్రపతిఆమోదముపొందినాదానికి అమలు జరుపుటకు యింత వరకు ఏ ప్రయత్నం చేయబడలేదు, వెంటనే చట్టాన్ని అమలు జరుపుటకు మిగులు భూమి పంపకానికి అన్నిరకాల బంజర్లు పూర్తి పరిష్కారానికి పూనుకోవలసియున్నది దీనికి ప్రజాకమిటీ లనుపేరుకార్మిక,రైతు,కౌలు రైతు,వ్యవసాయదారులలో వుండవలసిన అవసరం వుంది.

ఇంకా మన వ్యవసాయ కార్మికులకు కావలసిన యిండ్లస్థలాలు, యిండ్లు కట్టించే సమస్య కనీస వేతనాలచట్టం అమలుపర్చుట సాంఘిక న్యాయాన్ని చేకూర్చుట లాంటి అనేకసమస్యలు పరిష్కరించవలసి యున్నవి. ఇవన్నీ జరగాలంటే రాష్ట్రం సమైక్యంగా ఉండేనే వాటిని సాధ్యపడుతుంది. వీటన్నిటినీ ప్రభుత్వదృష్టికి తెచ్చి వాటి పరిష్కరించేటట్లు చేయుటమే యీ ప్రదర్శన యొక్క ముఖ్యోద్దేశం. అందువలన అందరికంటే ఎక్కువగా బాధలకు గురిఅవుతున్న వ్యవసాయ కార్మికశ్రేణి పురుషులు దీక్షవహించి, సమదరతో తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు వేలాదిగా యీ ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. కార్మికార్థులు యీ కార్యక్రమం జయప్రదం చేయుటకు అన్నివిధాలా సమర్థించగ గోరుచున్నాను

బిడాపెస్ట్ విమానాశ్రయం మూసివేత

బుడాపెస్ట్, ఏప్రిల్ 15

రెండు ఎరు విమానాశ్రయంలో ప్రవేశించిన వలికంగాణా పెస్టరాని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును నెలు 4½ గంటలపాటు మూసివేశారు.

ఆ ఎట్లు నాన గంటకగోళం చేశాయి అక్కడకు ఒక ఎద్దును దంపివేశారు. మరొక ఎద్దును పట్టుకున్నారు.



వేయి ప్రతి అడుగు కొత్త బాటలో పడుతుంది.
తీపి ప్రతి చిత్రం కొత్త అనుభవాన్ని తెచ్చిపెడుతుంది.
నా సినిమా జీవన తరంగాలలో
ఈ జీవన తరంగాలు
నాకు మరపురాని మధుర తరంగం.....
తాతినేని రామారావు

శుభోదయమూవీస్
జీవనతరంగాలు
ఎస్.డి.రామానాయుడు
తాతినేని రామారావు
ఏప్రిల్ 20 విడుదల! నవయుగ

NVKF

పర్సులో పట్టనంతగా డబ్బును కుక్కుకొని ప్రయాణం చేసే పనే లేదింక!

స్టేట్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్కులు ఇప్పుడు రూ. 500 విలువలో కూడా లభిస్తున్నాయి

పర్సులో పట్టనంతగా డబ్బును కుక్కుకొని ప్రయాణం చేసేటప్పుడుంటే ఇబ్బందులింక వుండవు. రూ. 500 విలువగల స్టేట్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్కులను కొనండి. మీరు తీసుకువెళ్ళేవి తక్కువ చెక్కులే గనుక నగదుగా మార్చుకొనేటప్పుడు పెట్టవలసిన సంతకాలు కూడా అంతే తక్కువ. మీకు అవసరమైతే రూ. 50 మరియు రూ. 100 విలువలలో కూడా ఈ చెక్కులు లభిస్తాయి.

ఈ చెక్కులను మీకిష్టమైనప్పుడు నగదుగా మార్చుకోవచ్చును. దీనికి కాల పరిమితి ఏమీ లేదు. ఈ చెక్కుల వాడకానికి కమీషన్ చెల్లించే పనే లేదు.

ఈ చెక్కులు స్టేట్ బ్యాంక్ యొక్క అన్ని శాఖలలోనూ మరియు పేరుగాంచిన అనేక ఇతర బ్యాంకుల శాఖలలోనూ లభిస్తాయి.

దేశమంతటా స్టేట్ బ్యాంక్ యొక్క ఆఫీసులలోనే గాకుండా, పైన సూచించిన గుర్తును ప్రదర్శించే 30003 మించిన హోటళ్ళు, రెస్టారెంట్లు, స్టోరులు మరియు ఇతర షాప్‌లలో కూడా మీ ట్రావెలర్స్ చెక్కులు స్వీకరించబడతాయి.

WE ACCEPT STATE BANK TRAVELLERS CHEQUES



స్టేట్ బ్యాంక్

ATYARS-5.333 TL

టాంజానియా రేమనల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ జనరల్ మేనేజరు అట్లాస్ జాయింట్ కపూర్ అగ్రిమెంటుమీద సంతకం పెడుతున్న దృశ్యం. పాలిడెంటు అయిన శ్రీ జయదేవ్

టాంజానియాలో సైకిళ్ళ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అట్లాస్ సహకారం

పోనపట్, ఏప్రిల్ 16

టాంజానియాలో సైకిళ్ళ ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు అట్లాస్ సైకిల్ సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.

తమేకు దార్.ఎ. సలాంలో అట్లాస్ కంపెనీ, టాంజానియాకు చెందిన జాతీయ అభివృద్ధి కార్పొరేషన్‌ల మధ్య మార్చిలో సంతకాలు జరిగాయి.

ఎడిలాలో సైకిళ్ళ తయారీకి సాంకేతిక సహాయం"అందించే విషయమై అట్లాస్ కంపెనీ ఒప్పందం చేసుకోవటంయీ సంవత్సరంలో యిది రెండవసారి,

సంవత్సరానికి 60,000 సైకిళ్ళను ఉత్పత్తి చేసేందుకు పెహోన్‌లోని మోటార్ సైకిళ్ళ ఉత్పత్తిచేసేకంపెనీతో మొదటిఒప్పందంపై గతసంవత్సరం ప్రారంభంలో సంతకాలు చేయడం జరిగింది, అట్లాస్ కంపెనీ సాంకేతిక సహకారం, సలహాల సహాయంతో సైకిళ్ళ ఉత్పత్తిలో టాన్ కంపెనీ పురోగతి సాధిస్తున్నది.

ముగుసు పట్టుకు గల అట్లాస్ ప్రతినిధి ఎం టాంజానియా వెళ్ళి సంతకాలు చేసింది.

ఈ ప్రతినిధి వర్గానికి అట్లాస్ కంపెనీ డైరెక్టర్ శ్రీ జయదేవ్ కపూర్ నాయకత్వం వహించారు. టాంజానియా జాతీయ అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సి. జి. కహమా ఆహ్వానంపై ఈవర్గం అచ్చ జరిగింది.

ఒప్పందం నిబంధనల ప్రకారం రోడ్ స్టార్ నమూనా సైకిళ్ళ తయారీకి అవసరమైన భాగాలను ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని అట్లాస్ అందిస్తుంది. టాంజానియా కంపెనీలో 1974 నుండి ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఇండోనేషియాతో ఒప్పందం

అట్లాస్ కంపెనీ సాంకేతిక సహకారం, ఆర్థిక సహాయంతో ఇండోనేషియాలో సైకిళ్ళ ఫ్యాక్టరీని నిర్మించేందుకు మూడ్రప్రాయంగా ఒప్పందం కుదిరింది.

అట్లాస్ కంపెనీ అధ్యక్షుడు శ్రీ నిమంభారీదాసు కపూర్, అసిస్టెంట్ పర్చేజ్ మేనేజర్ శ్రీ అరుణకుమార్‌లు ఇటీవల ఇండోనేషియా వెళ్ళి ఫ్యాక్టరీ ఏర్పాటుకు అంగీకరించిన రెండు కంపెనీలతో చర్చించారు, మరికొన్ని అంశాలు పూర్తయిన తరువాత తుది ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి

ఉత్పత్తిలో ఆధిక్యత

భారతదేశంలో కూడ సైకిళ్ళ ఉత్పత్తిలో, అమ్మకంలోను అట్లాస్ కంపెనీది ఆధిక్యత వున్నది,

1972 లో అట్లాస్ కంపెనీ విడుదల్కోకి వున్నప్పటికి 5,08,434 సైకిళ్ళను ఉత్పత్తి చేసింది.

ఏకాంధ్ర విశ్వాస సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు
ఎడిటర్ ఏ. రామకోటారి ముద్రణ: స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్
విజయవాడ-520004. Rs No: 1138/57